Format C-1
(for Candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **AKBARUDDIN OWAISI,**
H.No. 8-2-686/B/A, Road No. 12, Banjara Hills,
HYDERABAD-500 034, T.S

Name of political party: (Independent candidates should write "Independent" here) **ALL INDIA MAJLIS-E-ITTEHADUL MUSLIMEEN (A.I.M.I.M.)**

Name of Election: **General Elections to Telangana State Legislative Assembly 2023.**

*Name of Constituency: **67-Chandrayangutta Assembly Constituency.**

**I, AKBARUDDIN OWAISI** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases: Name of the Court | Pending Criminal Cases: Case No and Status of case | Pending Criminal Cases: Section(s) of Acts Concerned and brief Description of Offence(s) | Details about cases of conviction for Criminal Offences: Name of the Courts & Date(s) of order(s) | Details about cases of conviction for Criminal Offences: Description of Offence(s) & punishment imposed |
|---|---|---|---|---|---|
| 1. | Telangana State High Court, Hyderabad | CRLA 456/2022 (Pending for Scrutiny for Admission) | Appeal against Lower Court order in CC No. 28/2018 | Nil | Nil |
| 2. | ACJM Court Kishengunj, Bihar | PRC No. 159/2015 (Under Investigation) | U/s 188 IPC 153A, 171C & 505, 125 PR Act. Disobedience to order Promoting enmity between two groups induces or attempts to induce. Statements conducing public mischief. Promoting enmity between classes in connection with election | Nil | Nil |
| 3. | 16th ACMM Court, Nampally, Hyderabad | CC No. 5235/2022 (Under Summons Stage) | U/s 341, & 188 IPC Punishment for wrongful restraint. Disobedience to order promulgated by Public Servant | Nil | Nil |
| 4. | 1- Civil Judge JD JMFC, Ardhapur. | RCC No. 17/2021 (Under Investigation) | U/s 295A, 298 IPC Intended to outrage religious feelings of any class Uttering, words, etc., | Nil | Nil |
| 5. | Addl. Judicial First Class Magistrate, Anantapur. AP | FIR No. 04/2013, (Under Investigation) | U/s 153A, 121 A, & 295 A, IPC. Promoting enmity between two groups induces or attempts to induce. Conspiracy to commit offences & wages war against the Govt. Intended to outrage religious feelings of any class | Nil | Nil |
| 6. | I Addl Judicial Magistrate I Class, Kadapa, A P | CC No. 209/2013 (Stay Granted) | U/s 295A, 298 & 153A IPC. Intended to outrage religious feelings of any class Uttering, words, etc., with deliberate intent to wound the religious feelings of any person Promoting enmity | Nil | Nil |

*In the case of election to Council of States or Election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- (AKBARUDDIN OWAISI)**
**Signature**



# బీఆర్ఎస్‌ను గెలిపించండి



మల్లేపల్లి చౌరస్తాలో రోడ్ షో సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్.ఆనంద్ కుమార్ గౌడ్

మెహిదీపట్నం, నవంబర్ 18 : అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మల్లేపల్లి చౌరస్తాలో రోడ్ షో సభలో నాంపల్లి వాసులకు పిలుపునిచ్చారు. మల్లేపల్లి చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌షో సమావేశం విజయవంతమైంది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు చౌరస్తాకు చేరుకోవడంతో ఆ ప్రాంతంలో ప్రజలతో కిక్కిరిసి పోయింది. వేలాది మంది తరలి రావడంతో పాటు గులాబీ తోరణాలు కట్టడంతో ప్రాంతం గులాబీమయమైంది. నియోజకవర్గం పరిధిలోని ఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం, విజయనగర్ కాలనీ, రెడ్‌హిల్స్, అహ్మద్‌నగర్, మల్లేపల్లి, గుడిమల్కాపూర్ డివిజన్లలోని వివిధ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో వేలాదిగా తరలివచ్చారు. మల్లేపల్లి చౌరస్తాలో మంత్రి కేటీఆర్ ప్రసంగానికి ప్రజలు చప్పట్లతో స్వాగతం పలికారు. రోడ్‌షోలో జై తెలంగాణ నినాదాలు మారు మోగాయి. మంత్రి రోడ్‌షో విజయవంతం కావడంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశాయి.

**సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించారు..**

ప్రజలకు సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందించారని, అభివృద్ధిని కొనసాగించడానికి నాంపల్లి లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం రాత్రి మల్లేపల్లి నోబుల్‌టాకీస్ చౌరస్తాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఎన్నికల రోడ్‌షో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసోజు శ్రవణ్, పుస్తె శ్రీకాంత్, రహీముల్లాఖాన్ నియాజీ, బంగారు ప్రకాశ్, అబ్దుల్ కలీం,ప్రదీప్ కుమార్ అగర్వాల్, సంజయ్,మెట్టు నట్‌రాజ్,లక్ష్మీనారాయణ,అహ్మద్ అలీ, జకీఉల్లాఖాన్,శ్రీశైలం పాల్గొన్నారు.



రోడ్ షో విజయవంతం కావడంతో బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గం నాయకుల సందడి